# ఏసీటీ నుంచి ఇంటరాక్టివ్ సేవలు

బెంగళూరు, ఫిబ్రవరి 26 (న్యూస్‌టుడే): నగరంలో ఇంటరాక్టివ్ టెలివిజన్ సేవల్ని అందచేస్తున్నట్లు ఏసీటీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుందరరాజ్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నెలకు రూ. 300 చెల్లించడం ద్వారా ఈ సదుపాయం పొందవచ్చన్నారు. దీని ద్వారా టీవీలో కోరుకున్న సినిమాలు చూసే అవకాశముందన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన లైబ్రరీలో కన్నడ, తమిళం, హిందీ భాషలకు చెందిన నాలుగు వేలకు పైగా సినిమాలు అందుబాటులో ఉంటాయన్నారు.